క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఉంటుందని చార్మినార్ సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. మోచీ కాలనీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ప్రిన్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందన్నారు.

జూ పార్కులో టికెట్ల ధరలను వెంటనే తగ్గించాలి

దూద్‌బౌలి: హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజి కల్ పార్కులో అధికారులు ఇష్టానుసారంగా టికెట్ల ధరలను పెంచుతున్నారని... వాటిని వెం టనే తగ్గించాలని రాష్ట్ర పీసీసీ కార్యదర్శి జి.కన్న య్యలాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజేశ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖం డించారు. టికెట్టు ధరలు ఆకాశాన్నంటేలా పెం చుతున్నారే తప్పా.. జూపార్కులో సందర్శకుల సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, అభివృద్ధి చేయడం లేదన్నారు. గతంలో డైరెక్టర్ మల్లి కార్జున్ హయాంలో చేసిన అభివృద్ధియే తప్పా.. ఇప్పుడు ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. అధికా రుల నిర్లక్ష్యంతోనే వన్యప్రాణులు మరణిస్తున్నా రని.. కావున రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

8 నుంచి అవధాన శిక్షణ శిబిరం

గన్‌ఫౌండ్రీ: ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు అవధాన శిక్షణ 2వ శిబిరాన్ని ప్రారంభిస్తు న్నట్లు అవధాన వికాస పరిషత్ అధ్యక్షుడు దత్తాత్రేయ శర్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పద్మారావునగర్‌లోని శ్రీ శివానంద ఆశ్రమంలో ఈ శిక్షణా తరగతులు జరుగుతా యని, ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొంటున్న వారికి ఉచిత వసతి, భోజన వసతిని కల్పించ నున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా శిబిరంలో 24 మంది మహా అవధాన కవి పండితులు పాల్గొంటారని తెలిపారు.

బీజేపీ ఐటీ, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్‌గా అభిజిత్



నియామక పత్రాన్ని అందుకుంటున్న అభిజిత్ కులకర్ణి

గౌలిపురా: బీజేపీ ఐటీ, సోషల్ మీడియా విభాగం యాకుత్‌పురా అసెంబ్లీ కన్వీనర్‌గా గౌలిపురాకు చెందిన అభిజిత్ కులకర్ణి నియమి తులయ్యారు. ఈ మేరకు శుక్రవారం అభిజిత్ కులకర్ణికి బీజేపీ ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెం కటరమణ నియామకపత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలు అప్ప గించినందుకు రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, యాకుత్‌పురా నియోజకవర్గం కన్వీనర్ ధీరజ్‌లాల్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహేందర్, జిల్లా ఇన్‌చార్జి రాహుల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బుద్ధ పూర్ణిమ



బుద్ధ పూర్ణిమ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు మనోహర్ గైక్వాడ్ తదితరులు

అబిడ్స్: బుద్ధ పూర్ణిమ (బుద్ధ జయంతి) వేడు కలు ఘనంగా నిర్వహించారు. మంగళ్‌హాట్ గుఫానగర్‌లో బీఆర్ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్ బుద్ధుడికి పూలమాలతో అలంకరించి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ గైక్వాడ్ మాట్లాడుతూ.. బుద్ధుడి ఆశయాల కోసం యువత కృషి చేయాలన్నారు. బుద్ధుడి అడుగుజాడల్లో యువత పయనిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.

మృణాళినికి సన్మానం



గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృ తిక శాఖ సౌజన్యంతో లేఖిని రచయిత్రుల వేదిక, సరసిజ థియేటర్ ఫర్ విమెన్‌ల సం యుక్త ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ కన్వీనర్ డాక్టర్ సి.మృణాళినితో ఒక సాయం త్రం కార్యక్రమాన్ని శుక్రవారం రవీంద్రభార తిలో నిర్వహించారు. ఒక జర్నలిస్టు, రచయిత, అధ్యాపకురాలుగా ఆమె చేసిన సేవలను పలు వురు వక్తలు కొనియాడారు. ప్రముఖ సాహితీ వేత్త ఓలేటి పార్వతీశం, రచయిత్రులు ఓల్గా, ఆలూరి విజయలక్ష్మి, సంస్థ గౌరవ అధ్యక్షు రాలు డాక్టర్ ఎం.భానుమతి, అధ్యక్షురాలు పొత్తూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్



స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ సీవీ ఆనంద్ తదితరులు

సంతోష్‌నగర్: పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని నగర పోలీసు కమిషనర్ సీవీ. ఆనంద్ అన్నారు. రక్షాపురం ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్‌స్టేషన్ భవనం కోసం శుక్రవారం ఆయన పోలీసు అధికారులతో కలిసి స్థలాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్లు, ఏసీపీ, డీసీపీ కార్యాలయాలను ఆయన శుక్రవారం ఆకస్మికం గా తనిఖీలు నిర్వహించారు. అనంతరం సౌత్, ఈస్ట్, సౌత్ జోన్‌లలో సాధారణ ప్రజలకు అందు బాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక సదుపా యాలు, కార్యాచరణ సంసిద్ధత, సౌకర్యాలను సీపీ సీవీ. ఆనంద్ పరిశీలించారు. సైదాబాద్ పోలీ స్‌స్టేషన్, ఏసీపీ కార్యాలయం, చాంద్రాయ ణగుట్ట పాత పోలీస్‌స్టేషన్, సంతోష్‌నగర్, సైదాబాద్ నూతన పోలీస్‌స్టేషన్లు, సౌత్, ఈస్ట్ జోన్‌కు కొత్తగా మంజూరైన మహిళా పోలీస్‌స్టేష న్, డీసీపీ కార్యాలయం, కొత్త భవనాల పురోగతి, కొత్త యూనిట్లకు సంబంధించి ఇప్పటికే ఉన్న కొత్త భవనాల పునరుద్ధరణపై ఆయన సమీక్షిం చారు. తాజాగా ప్రారంభించిన ప్రయోజనాన్ని పొందడం ద్వారా మీరు ఎల్లప్పుడూ ఫిర్యాదు లను త్వరగా పరిష్కరించడంలో స్థిరత్వాన్ని కొన సాగించాలన్నారు. మహిళా పోలీసు సిబ్బందికి మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాల న్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ (సీఏ ఆర్ హెడ్ క్వార్టర్స్) ఎం.శ్రీనివాస్, సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీ సీహెచ్.రూపేశ్ కుమార్, దక్షిణ మం డలం డీసీపీ సాయి చైతన్య, సంతోష్‌నగర్ ఏసీపీ మహ్మద్ గౌస్, సంతోష్‌నగర్, కంచన్‌బాగ్ ఇన్‌స్పె క్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంరెడ్డిని పరామర్శించిన హోం మంత్రి



రాంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుంటున్న హోం మంత్రి

చాంద్రాయణగుట్ట: ఇటీవల అనారోగ్యానికి గురై అస్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డిని హోం మంత్రి మహ మూద్ అలీ శుక్రవారం సాయంత్రం పరామర్శిం చారు. అనారోగ్య విషయం తెలుసుకున్న ఆయన శాలిబండలోని అస్రా ఆస్పత్రికి పార్టీ జిల్లా అధ్య క్షుడు దాసోజ్ శ్రవణ్‌తో కలిసి రాంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని రాంరెడ్డి భార్య శోభకు ధైర్యామి చ్చారు. మలక్‌పేట ఇన్‌చార్జి ఆజం అలీ, చాంద్రా యణగుట్ట నాయకులు రాఘవేందర్ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న లోధ్ క్షత్రీయ యువ సంఘటన్ నాయకులు

అబిడ్స్: సీఎం కేసీఆర్‌తోనే తమ లోధ్ కులస్తుల ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు రూ.కోటి అభివృద్ధి పనులకు కేటాయించారని లోధ్ క్షత్రీయ యువ సంఘటన్ అధ్యక్షుడు బల్‌దీప్ సింగ్, ప్రధాన కార్యదర్శి తుల్జారామ్‌సింగ్ పేర్కొ న్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ చిరకాల కోరి కను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. రూ.10 కోట్ల విలువైన భూమితో పాటు కోటి రూపాయాలను అభి వృద్ధికి కేటాయించడంతో లోధ్ క్షత్రీయ యువ సంఘటన్ నాయ కులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భం గా బల్‌దీప్ సింగ్, తుల్జారామ్ సింగ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వానికి లోధ్ కులస్తులు పూర్తి మద్దతుగా ఉం టామన్నారు. ఈ కార్యక్రమంలో లోధ్ క్షత్రీయ యువ సంఘటన్ నాయకులు అర్జున్ సింగ్, నర్సింగ్ సింగ్, కమలేష్ సింగ్, సుభాష్ సింగ్, ధర్మేష్ సింగ్, వికాస్ సింగ్, విక్రమ్ సింగ్, నవీన్‌సింగ్, అమన్ సింగ్, శైలేందర్ సింగ్ దుర్గా సింగ్, దుర్గేష్ సింగ్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో క్రీడాకారులకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి అమర్ సింగ్

గోల్కొండ: భారత ప్రధానిగా నరేంద్రమోదీ పదవి స్వీకారం చేసిన తరువాత క్రీడల్లో విశ్వవేది కపై మన క్రీడాకారులు అద్భుతాలు సాధిస్తు న్నారని బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి టి. అమర్‌సింగ్ అన్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ బీజేపీ కార్యాలయంలో చలో కబడ్డీ జీతూ హైదరాబాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. భారత క్రీడాకారులు ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా పోటీలలో వ్యక్తిగత క్రీడా అంశాలు, టీం ఈవెంట్‌లలో కూడా బంగారు పతకాలు సాధిస్తున్నారన్నారు. తెలంగాణ క్రీడా కారులైన పీవీ సింధూ, నిఖత్ జరీన్ లాంటి వారు గెలిచిన సందర్భాలలో ప్రధాని మోదీ వారిని వ్యక్తిగతంగా కలిసి వారిని అభినందించారన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జరగనున్న వివిధ క్రీడా పోటీల కోసం బీజేపీకి చెందిన వివిధ విభాగాల నాయకులు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం అవినీతి పాలనలో మునిగి తేలుతూ క్రీడలను, క్రీడాకారు లను పూర్తిగా పక్కన పెట్టేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు సునీల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ

యాకుత్‌పురా: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సామలపల్లి గ్రామ చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన యాకుత్‌పురా అజ్మత్‌నగర్ ప్రాంతా నికి చెందిన షేక్ ఖైసర్, షేక్ ముస్తాఫా కుటుంబ సభ్యులను యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ అలీ బేగ్ శుక్రవారం పరామర్శించారు. వారి కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం మృతులకు యాకుత్‌పురా బడాబజార్‌లోని లాల్ మహమ్మద్ సాబ్ మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం కుటుంబసభ్యులు, బంధువుల అశ్రునాయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

'కరుణాకర్ కుటుంబానికి అండగా ఉంటాం'



శ్రీనివాస్‌తో మాట్లాడుతున్న బండారు దత్తాత్రేయ

గోల్కొండ: గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దివంగత దేవర కరుణాకర్ కుటుంబానికి అండగా ఉంటానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం ఆయన బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవర కరుణాకర్ క్రమశి క్షణ, నిబద్ధత గల నాయకుడన్నారు.

ఆకట్టుకున్న నృత్య రూపకం



గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృ తిక శాఖ సౌజన్యంతో కురుగంటి కళాక్షేత్రం 26వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు సామా జిక, నృత్య గురువులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వ విద్యాలయం అసిస్టెం ట్ ప్రొఫెసర్ ఆర్.సుధాకర్, సంస్థ అధ్యక్షు రాలు కె.రాధిక తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



అఫ్జల్‌గంజ్: మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని సీఐటీయూ గోషామ హల్ జోన్ కన్వీనర్ జంగయ్య పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా సీఐటీయూ గోషా మహల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో గౌలిగూడ చమన్ వద్ద జీహెచ్ఎంసీ కార్మికులకు ఆట, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 వేలు ఇవ్వాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జోన్ కో కన్వీనర్ నెమ్మది కిరణ్, నాయకులు షకీల్ మైహ్మద్, కార్మికులు శాంతమ్మ, లక్ష్మి, బుజ్జి, లలిత, సుకన్య, ఉల్వమ్మ, సైదమ్మ, అమ్రుత, మంజు, దోలి పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లకు ఏఐడీఎస్ఓ మద్దతు

విజయనగర్‌కాలనీ: ఢిల్లీలో మహిళా రెజ్లర్లపై లైం గిక వేధింపులకు నిరసనగా జరుగుతున్న పోరాటా నికి తాము సంపూర్ణ క్షతు ఇస్తున్నట్లు ఏఐడీఎస్ఓ నాయకులు పేర్కొన్నారు. వారికి మద్దతుగా శుక్ర వారం విజయనగర్‌కాలనీలోని ప్రభుత్వ హాకీ గ్రౌం డ్ వద్ద ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ జిల్లా నాయకులు స్నుజ న్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి



జ్యోతికి చెక్కును అందజేస్తున్న డీవీవీఎస్‌వీ సాయిప్రసాద్ కోటిరెడ్డి

అబిడ్స్: కెనరాబ్యాంక్ ఉద్యోగుల సంక్షే మానికి, వారి శ్రేయస్సుకు మంజీరా కో ఆపరేటీవ్ సొసైటీ ఎల్లప్పుడూ ప్రత్యేక కృషి చేస్తుందని సొసైటీ చైర్మన్ డీవీ వీఎస్‌వీ సాయిప్రాద్, కార్యదర్శి కోటి రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మి కుల సంక్షేమం, వారి ప్రగతి కోసం సొసైటీ ముందుంటుందన్నారు. కెనరా బ్యాంక్ వివేకానందనగర్ బ్రాంచ్ ఉద్యోగిని ఎ.జ్యోతికి సొసైటీ తరఫున రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డీవీవీఎస్‌వీ సాయిప్రసాద్, కోటిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల కష్టసుఖా లలో పాలుపంచుకోవడమే మంజీరా కో ఆపరేటీవ్ సొసైటీ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బీఎస్.మధుసుధన్ తదిత రులు పాల్గొన్నారు.

గోషామహల్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా జయశంకర్



జయశంకర్‌కు నియామకపత్రం అందజేస్తున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా ఉద్యమ నాయకుడు ఎ.జయశంకర్ నియమితు లయ్యారు. ఆయనను నియమిస్తూ గోషామహల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ ఆదేశాలు జారీ చేసి ఆయనకు నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా జయశంకర్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులకు ఇంతమంచి అవకాశం ఇచ్చిన నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తానన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

గన్‌ఫౌండ్రీ: ఉస్మానియా విశ్వ విద్యాలయంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 విశ్వ విద్యా లయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నిజాం కళాశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడు తూ.. డిగ్రీ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించిన విధంగానే విశ్వ విద్యాలయాల అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.పరశురామ్, ప్రధాన కార్యదర్శి నిరంజన్ పాల్గొన్నారు.



నిజాం కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

ఇష్టంగా చదివితే ఉన్నతస్థాయికి చేరవచ్చు



మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ యాదగిరి

గోల్కొండ: ఇష్టంగా చదివితే రిక్షా నడిపే వారి పిల్లలు సైతం కలెక్టర్ కావొచ్చని ఉన్నత విద్యామం డలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి. యాదగిరి అన్నారు. శుక్రవారం గోల్కొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన డీఆర్‌సీ సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ మార్గదర్శనంలో డిగ్రీ స్థాయి కోర్సులలో ఎన్నో కొత్త జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ప్రారంభం అయ్యాయన్నారు. ఈ కోర్సు లకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి సం ఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. విద్యార్థులకు ఉపాధి సంబంధం ఉన్న కోర్సుల పట్ల ఆసక్తి ఉన్న విషయం తెలుస్తుందని నాణ్యమైన విద్యను అందిం చేందుకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తాము ఆసక్తి కనబర్చే కోర్సులతో తాము ఇష్టపడే కళాశాలలో చదువునే అవకాశం కలి ్పంచడానికి ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ జరు గుతుందన్నారు. కళాశాలలో అడ్మిషన్‌లలో ఎటు వంటి అవకతవకలు జరగకుండా ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని గోల్కొండ లాంటి ప్రాంతంలోని మహిళా డిగ్రీ కళాశాలలో నిరుపేదలు, వెనుకబడిన ప్రాంత విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామం డలి జాయింట్ డైరెక్టర్లు రాజేందర్ సింగ్, హైదరా బాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పాటు గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరాజు, డాక్టర్ రాజేంద్ర కుమార్, డాక్టర్ బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ లెక్చరర్ డాక్టర్ మంజూరు హుస్సేన్ సేవలను గుర్తిస్తూ సన్మానించారు.

మారుతున్న జీవనశైలితోనే గుండె జబ్బులు



మాట్లాడుతున్న సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంజీవ్ కుమార్

గోల్కొండ: మారుతున్న జీవనశైలితోనే గుండె జబ్బులు వస్తున్నాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్‌లోని కింగ్‌స్టన్ హాస్పిటల్‌లో సడెన్ కార్డియా అరెస్ట్ టాక్ ఆన్ కార్యక్రమం జరిగింది. హార్టటాక్ కాజెస్ అండ్ కన్‌సర్న్ అనే అంశాలపై ఆయన వివ రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరీరానికి తగినంత వ్యాయామం లేనందువల్లే గుం డెకు రక్తప్రసరణ ఆగిపోతుందన్నారు. గుండె నొప్పి, గుండెపోటు ఎక్కువగా ఇంట్లో ఉన్న సందర్భాల లోనే వస్తుందని, దీనివల్ల వారు ఆస్పత్రికి తరలించే లోగా మృతి చెందుతున్నారన్నారు. నేటి యువత తమ జీవన శైలిని మార్చుకుని వైద్యులు సూచనలను పాటిస్తూ గుండెపోటును నివారించారన్నారు. పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఒత్తిళ్లకు గురికా కుండా ప్రశాంతంగా 7 నుంచి 8 గంటలు నిద్రపోవా లన్నారు. గుండె సంబంధిత వైద్య పరీక్షలలో కింగ్ స్టన్ ఆస్పత్రి అత్యాధునిక వైద్యపరికరాలతో ముం దుకు రావడం అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తాము రూ.5 వేలకే యాంజి యోగ్రామ్ చేస్తున్నామని కింగ్‌స్టన్ ఆస్పత్రి చైర్మన్ షోయబ్ సుబానీ అన్నారు. గుండెపోటు వచ్చిన వారికి తక్షణమే వైద్య అందించేలా తాము అం బులెన్స్ సేవలను కూడా ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎండీ ఫైసల్ తదితరులున్నారు.

విదేశీ విద్యపై అవగాహనకు సిటీ కళాశాలలో జీ-సెల్

చార్మినార్: విదేశాలల్లో ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగాలు పొందాలనుకుంటున్న డిగ్రీ విద్యార్థు లకు కూడా ఎన్నో అవకాశాలున్నాయని సరైన అవ గాహనతో ప్రయత్నిస్తే తమ ఆకాంక్షను నేరవేర్చు కోవచ్చని గ్లోబల్ ఎడ్యుకేషనల్ కేరియర్స్ ఫౌరం వ్యవస్థాపకుడు విజయన్ నాయక్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కేరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వ ర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విదేశీ విశ్వ విద్యాలయాల్లో కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు కూడా అర్హులేనని.. కానీ తమకు తగిన కోర్సులు, విశ్వ విద్యాలయాలు, ఫీజులు తదితర సమాచారంతో పాటు అర్హత పరీక్షలకు అవసరమైన తర్ఫీదు కూడా తమ సంస్థ అందిస్తుందన్నారు. ఇప్పటి వరకు తమ సంస్థ కార్యాలయంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న తాము ఈరోజు నుంచి సిటీ కళాశాలలో ప్రారంభించిన జీ-సెల్ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. తమ ఫోరంకి చైర్మన్‌గా ఉన్న కమిషనర్ నవీన్ మిట్టల్ తమకు ఎల్లప్పుడు స్ఫూర్తినందిస్తారన్నారు. కళా శాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా అధ్యక్ష తన జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్ పద్మా అనురాధ సమన్వయం చేశారు. గత సంవత్సరం తమ కళా శాలలో నిర్వహించిన అవగాహన సదస్సులతో 40 మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలల్లో ఉన్నత విద్య కోసం వెళ్లార ని.. ఈ సంతవ్సరం ఇప్పటి వరకు 84 మంది విద్యార్థులు తగిన అర్హత పరీక్షలు పాసై లేటర్ ఆఫ్ రికమండేషన్‌లు కూడా తీసుకున్నారని డాక్టర్ అను రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి లక్ష్మీనారాయణ, కవితా అస్థానా, డాక్టర్ చిన్ని కృష్ణ, డాక్టర్ నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.


జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న కురకుల కృష్ణ

గోల్కొండ: రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్వాన్ కాంగ్రెస్ నాయకుడు కురకుల కృష్ణ మాజీ ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామ్ కుమార్, ప్రేమ్‌కిశోర్, వినోద్‌సింగ్ తదితరులున్నారు. షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ డివిజన్ దారుగోపాల్ సత్యనారాయణ అంజన్‌కుమార్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అభినందనలు



దూద్‌బౌలి: హుస్సేనీఆలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జంతుశాస్త్ర విభాగపు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు వర్క్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సునీతా పద్మావతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్స్ ఆఫ్ డైట్ అండ్ లైఫ్‌స్టైల్ పాటర్న్స్ ఇన్ పీసీఓఎస్ అనే అంశంపై ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10వ రాష్ట్రస్థాయిలో సదస్సులో ప్రదర్శించినట్లు తెలిపారు. జంతుశాస్త్ర విభాగం అధిపతి ప్రణీత పర్యవేక్షణలో తయారు చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు వర్క్‌లో పాల్గొన్న విద్యార్థులు రఫియా, నుస్రత్, ఖతీజా, సబీనా ఖాన్, హదియా, బీజెడ్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులను కళాశాల యజమాన్యం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు ఎస్.అనిత, శైలజా పాల్గొన్నారు.